# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|
| 1. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | రు. 72-00 | రు. 60-00 |
| 2. | కథామహల్ - (1999) | 37 మంది రచయితలు | రు. 116-00 | రు. 95-00 |
| 3. | నేనూ-చీకటి (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 40-00 | రు. 30-00 |
| 4. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 50-00 | రు. 40-00 |
| 5. | కథామహల్ - 2001 | 20 మంది రచయితలు | రు. 80-00 | రు. 70-00 |
| 6. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | రు. 75-00 | రు. 60-00 |
| 7. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | రు. 116-00 | రు. 95-00 |
| 8. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | రు. 40-00 | రు. 30-00 |
| 9. | డా॥ చిత్తర్వు మధు కథలు | డా॥ చిత్తర్వు మధు | రు. 50-00 | రు. 40-00 |
| 10. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 40-00 | రు. 30-00 |
| 11. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 40-00 | రు. 30-00 |
| 12. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | రు. 150-00 | రు. 130-00 |
| 13. | గణిత విశారద *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | రు. 40-00 | రు. 30-00 |
| 14. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | రు. 100-00 | రు. 80-00 |
| 15. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | రు. 80-00 | రు. 70-00 |
| 16. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | రు. 100-00 | రు. 80-00 |
| 17. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 60-00 | రు. 50-00 |
| 18. | బంగారు రోజులు *(నవల)* | కవనశర్మ | రు. 40-00 | రు. 30-00 |
| 19. | నివేదన *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్ | రు. 30-00 | రు. 25-00 |
| 20. | ఇరాక్ డైరీ | కవనశర్మ | రు. 40-00 | రు. 30-00 |
| 21. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | రు. 100-00 | రు. 80-00 |
| 22. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | రు. 100-00 | రు. 80-00 |
| 23. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | రు. 50-00 | రు. 40-00 |
| 24. | వెన్నెల కురిసిన రాత్రి | అక్కినపల్లి సుబ్బారావు | రు. 80-00 | రు. 70-00 |
| 25. | కథ కంచికి.... | ఎం.ఎస్. ప్రకాశరావు | రు. 50-00 | రు. 40-00 |
| 26. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావు | రు. 150-00 | రు. 130-00 |
| 27. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | రు. 100-00 | రు. 80-00 |
| 28. | అర్ధానుస్వారం | ఎన్. తారక రామారావు | రు. 150-00 | రు. 130-00 |
| 29. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | రు. 150-00 | రు. 130-00 |
| 30. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | రు. 150-00 | రు. 130-00 |
| 31. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | రు. 50-00 | రు. 40-00 |
| 32. | రమణీయం | అనామకుడు | రు. 50-00 | రు. 40-00 |
| 33. | కథావాహిని - 2006 | 27 మంది రచయితలు | రు. 100-00 | రు. 80-00 |
| 34. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | రు. 100-00 | రు. 80-00 |
| 35. | బంధం | అర్నాద్ కథలు | రు. 150-00 | రు. 130-00 |
| 36. | ఔనా...! | డా॥ చిత్తర్వు మధు | రు. 80-00 | రు. 70-00 |
| 37. | చంద్ర కార్టూన్లు | చంద్ర | రు. 120-00 | రు. 100-00 |
| 38. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | రు. 150-00 | రు. 130-00 |
| 39 | ఐసిసియు (నవల) | డా॥ చిత్తర్వు మధు | రు. 100-00 | రు. 80-00 |
| 40. | శీలమా అది ఏమి? | అనామకుడు | రు. 100-00 | రు. 80-00 |
| 41. | ఘోష | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 50-00 | రు. 40-00 |
| 42. | శంఖారావం | తురగా జయశ్యామల | రు. 80-00 | రు. 70-00 |
| 43. | వీరవిక్రమార్కుము (అను)బొమ్మలు చెప్పిన కథలు | పాలెపు బుచ్చిరాజు | రు. 80-00 | రు. 70-00 |
| 44. | తెలుగు నాటక సాహిత్యం - హాస్యరస పోషణ | ఎన్. తారక రామారావు | రు. 150-00 | రు. 130-00 |
| 45. | నాకూ విశ్రాంతి కావాలి! | వి. రామలక్ష్మి | రు. 100-00 | రు. 80-00 |
| 46. | మీరు దొంగ కాదా మాస్టారూ! | కనుమూరి (కోడూరి) పద్మిని | రు. 50-00 | రు. 40-00 |
| 47. | ముళ్ళ కుర్చీలు | ఎలక్ట్రాన్ | రు. 50-00 | రు. 40-00 |
| 48. | బై...బై... పోలోనియా! (నవల) | డా॥ చిత్తర్వు మధు | రు. 130-00 | రు. 110-00 |
| 49. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | రు. 130-00 | రు. 110-00 |

*A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI*

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P.** పద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

సంపుటి : 7
సంచిక : 7
అక్టోబర్ : 2007

రచన ఇంటింటిపత్రిక

179

పేజీలు : 100
వెల : రూ. 20/-


ముఖచిత్రం : **ఈనాటి మహిషాసురుల మర్దని!** చిత్రకారుడు : **కరుణాకర్**


చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com www.rachana.net*



సంపాదకీయం..... 5


## కథలు


నేనూ - కర్ణుడూ - సుధారమ 17
పరిష్కారం - మంథా భానుమతి 21
నన్ను రేప్ చెయ్యవూ? - కాకాని చక్రపాణి 31
మధ్యతరగతి - మందహాసం - వెల్చేరు చంద్రశేఖర్ 40
సందర్భం - పి. చంద్రశేఖర అజాద్ 45
అగాథం - శారద 53
కథాప్రహేళిక కథ : అనగనగా ఒక ప్రేమ కథ - డా॥ ఎమ్. సుగుణారావు 57
గ్లోబులో ప్రేమ - ఇచ్ఛాపురపు రామచంద్రం 62
గొడుగు - డా॥ కొఠారి వాణీచలపతిరావు 66
అనువాద కథ :: జీవితం ఇట్లా ఎందుకైంది? - హిందీ : విపిన్ కుమార్ శర్మ - తెలుగు : ఆర్. శాంత సుందరి 75
కథాపీఠం కథ :: దీనికి పాత సాఫ్ట్‌వేరే పనిచేస్తుంది! - జాన్‌సన్ చోరగుడి 86


## ప్రత్యేక రచన


శిల్పకళ - వెళ్ళపిళ్ళ మూర్తి 28


## శీర్షికలు


ఉత్తర రచన 6
పజిలింగ్ పజిల్ 8
నిర్వహణ : సత్యం మందపాటి
మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం 11
సాహితీ వైద్యం - వసుంధర 81


## సీరియల్ రచనలు


ఆ తోటలో ఆరాధనాలయం - వసుంధర 12
గ్లేషియర్ - డా॥ మంథా భానుమతి 48


## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

వచ్చేసంచికలో....

అనగనగా ఒక మంచి కథ : **8 దశాబ్దాలుగా అజ్ఞాతంలో అలభ్యంగా ఉన్న 1927 నాటి శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారి కథ**

ప్రత్యేక రచన : నేను కథలు ఎలా వ్రాస్తాను? :: కొడవటిగంటి కుటుంబరావు; పాలగుమ్మి పద్మరాజు; త్రిపురనేని గోపీచంద్

కథకులు : వసుంధర; ఛాయామల్లిక్; కె.వి. రమణరావు; రుక్మిణి; చొప్పదండి సుధాకర్; యల్లాప్రగడ తదితరులు

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-44
ఫోన్: 27612041

***సంపాదకుడు***

వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***


ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో కొన్ని కట్టుబాట్లు, అలవాట్లు ఉండడం కద్దు. అలాంటి నలభైమందికిపైగా ఉన్న ఓ కుటుంబంలోని వారందరికీ పుస్తక పఠనం వారి ఫామిలీ కల్చర్‌లో భాగమైపోయింది. ఆ కుటుంబంలోని ఓ అమ్మాయి అమెరికాలో చదువుతూ ఉండగా ఓ సంబంధం చూశారు. అతనూ అక్కడే ఉద్యోగం చేస్తుంటాడు. అమ్మాయికి ఇండియా వచ్చి ఉద్యోగం చేయాలనే అభిలాష. అబ్బాయి కూడా వచ్చేస్తానంటాడు. అయితే ఆ అమ్మాయికి ఓ ధర్మసందేహం – అతనికి పుస్తక పఠనం అలవాటు లేకపోతే రేపు తమ కుటుంబ సభ్యులంతా ఒక్కచోట కూర్చున్నప్పుడు అందరూ మాట్లాడుకునే సందర్భంలో అతనూ ఆ సంభాషణలో పాలుపంచుకోలేకపోతే చాలా ఇబ్బంది పడతాడు గదా! దీంతో ఆ అమ్మాయి ఎటూ తేల్చుకోలేక మిగతా కుటుంబ సభ్యులను సలహా అడుగుతుంది. చివరికి... ఈ సంచికలోని ఓ కథ సూక్ష్మ స్వరూపం ఇది. దీనికి రచయిత తీసుకున్న నేపథ్యం అలనాడు బెజవాడలో పుస్తక ప్రచురణ రంగ రంగ వైభోగంగా వెలిగిన రోజులు. అద్భుతంగా అపురూపమైన నేపథ్యాన్ని ఈనాటి నవతరం యువత ఆలోచనా ధోరణికి అన్వయించిన తీరు చక్కగా పరిఢవిల్లింది.

నిజమే! ఆ రోజుల్లో పుస్తక ప్రచురణ అన్నది ఒక నిబద్ధతతో – వ్యాపారంతో కూడిన సాహిత్యారాధన. పుస్తక ప్రచురణ జరుగుతోంది కాబట్టి వ్యాపారం మిళితమై ఉండేది. వ్యాపారం కోసమే పుస్తక ప్రచురణ జరగలేదా రోజుల్లో.

ఒకప్పటి రాజకీయాలకూ, ఈనాటి రాజకీయాలకూ ఉన్నంత తేడా ఉంది బెజవాడలోని అప్పటి – ఇప్పటి పుస్తక ప్రచురణకు. పైన ప్రస్తావించిన కథలో ఒకనాటి స్వర్ణయుగం ఆవిష్కరించబడింది. అయితే గత రెండు మూడు దశాబ్దాలుగా అందుకు పూర్తి విరుద్ధమైన వాతావరణం విషవాయువులను వెలిగ్రక్కుతోంది. చీకటి బజారులో 'పోర్నో' నవలల ప్రచురణ; ఒకే పుస్తకానికి పేర్లు మార్చి – అట్టలు మార్చి గ్రంథాలయాలకు అంటగట్టడం; ప్రచురణ కోసం రచయితల చుట్టూ తిరిగిన వాళ్ళు, తమ చుట్టూ రచయితల్ని త్రిప్పుకోవడం; పుస్తకాలమ్ముకుని భారీగా సొమ్ము చేసుకునీ రచయితలకు తొంటి చెయ్యి చూపడం, లేదా బోర్డు మార్చేయడం ... చివరాఖరికి రచయితలే సొంతంగా పుస్తకాలు వేసుకునే దుస్థితి తెచ్చారు. వారి పుస్తకాలను పంపిణీకి తీసుకుని – పెట్టుబడి లేకుండా – ధనార్జన చేసుకుని మిన్నకుండా పోవడం ఈనాటి కల్చర్ అయిపోయింది – సొమ్మొకడిది సోకొకడిది! కొందరు ఇందుకు మినహాయింపు. అది వేరే సంగతి!

ఈ సంచికలోని 'దీనికి పాత సాఫ్ట్‌వేరే పనిచేస్తుంది!' కథ ఉదాత్తమైన ఒకనాటి బెజవాడ ప్రచురణ రంగ నేపథ్యంలో సాగింది. మరి ఇటీవలి ప్రచురణ రంగ నేపథ్యంలో కూడా సాధికారికంగా మరో రచన రావాలన్నది మా ఆకాంక్ష!

(సంతకం)

**179**

ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

మీరు వెలువరించిన 'శ్రీమదాంజనేయ శతకము' చదివాను. ఒక్కొక్క పద్యము ఒక్కొక్క రసగుళికలాగ రసవత్తరంగా సాగిందీ రచన. రసహీనమైన చవకబారు పదాలతో నడుస్తున్న నేటి కవితలతో పోల్చినప్పుడు, ఈ రచన ఒక ప్రబంధ కవితయే యనవచ్చును.

ప్రబంధ కవిత్వమనగ జటిలమైన సమాసాలతో సామాన్యుని కవగాహన కాకుండునట్లుండెడిది, యనునది జనసామాన్య అవగాహన. కాని ప్రబంధము నారికేళ పాకము లోనే సాగవలెనను నియమము లేదు. ఈ గ్రంథమందలి కవిత్వము ముమ్మాటికి సరళ ప్రబంధ సరళియని చెప్పవచ్చును. ఇందుకు సందేహపడ నక్కర్లేదు.

ఇచ్చుట ఒక్కమాట చెప్పుకొనాలి:

ప్రబంధమనగ = ప్ర+బంధము. ఒక పదము మరొక పదమును తానుగ జోడించుకొని తెచ్చుకొనుచున్నట్లుండవలెను. అంతేకాని, దీర్ఘ జటిల, సమాసాలు విధిగ యుండవలెనను నియమము లేదు.

చాలా చక్కగా సాగిన ఈ శతకము నాకు మిక్కిలి సంతోషము కలిగించినది. తదుపరి ఎడిషన్ వేయించునప్పుడు "స్వామి మహత్త్యము", "ప్రార్థనాలాపనలు" సంబంధించిన పద్యాలను కలగపులగంగ కాకుండా ఒక కోవకు చెందిన వాటి తర్వాత, మరొక కోవకు చెందిన వానిని పొందుపరచగలరని ఆశిస్తున్నాను.

ఇంతటి మంచి పుస్తకమును వెలువరించిన మీరు అభినందనీయులు.

– *యం. రామనాధం (గుంటూరు)*

# ఉత్తర రచన



కవికొండల వేంకటరావుగారు నా బాల్యంలో సుప్రసిద్ధులే అయినా ఎందు చేతనో ఈనాటి వరకూ వారి కథలు చదవనే లేదు.'వైరాగ్యప్రసక్తి' (ప్రత్యేక రచన) చూడగానే చదవాలనిపించింది. చదివీ చదవగానే ఈ ఉత్తరం రాసి పంపాలనిపించింది. ఇంత చక్కని కథను ఎంపిక చేసి మా అందరిచేతా చదివించిన 'రచన'కు కృతజ్ఞతలు. ఇప్పటి రోజుల్లో కంప్యూటర్లూ – ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ఎంతగా ఆశ్చర్యపరచి ప్రజల్ని ప్రభావితం చేస్తున్నాయో అంతగానూ ఒక అరవై డెబ్బై ఏళ్ళ క్రిందట రైళ్ళు జనాల్ని ముగ్ధుల్ని చేసేవి. ఆ నేపథ్యంలో ఎన్నో పాటలు, జోకులు, కథలు వచ్చాయి. 'దునియా – ఏ దునియా ఎక్ తుఫాన్ మేల్' అన్న కానందేవి పాట వినిపించేది. అందులో బోలెడు వేదాంతం, వాస్తవం కలిసి ఉండేవి. 'రాతిరి పది గంటలకూ రాజమండ్రి చేరెరా! బండిర పొగ బండిరా!' అని పాడుకొంటూ ముష్టికి వచ్చి ఒక బాపడు రైలుబండిలాగే కదిలి పిల్లల్ని ఆకట్టుకొనేవాడు.

ఒక్క వాక్యం విడవకుండా చివరదాకా కథను నడుపుతూ పాఠకులలో ఉత్సాహం, ఉత్కంఠ నింపుతూ మానవ నైజాన్ని నిశిత పరిశీలనతో ఔపోసనపట్టి ఏమీ లేనట్టు కనిపించి ప్రపంచపు పోకడనంతా అతి సహజంగా చూపిన కథారచయితను స్మరిస్తూ మీ పత్రికను అభినందిస్తున్నాను.

– *గిడుగు రాజేశ్వరరావు (పూణె)*

జూన్ 2007 సంచిక – మకుటం చూసి అవాక్కయ్యాను. కథను చదివి నిజంగా అవాక్కయ్యాను. రచనలు, సమాజాన్ని నడిపించాలి అన్న వాక్యం (ఎక్కడో చదివినది) జ్ఞాపకానికి వచ్చింది, సరి అయిన వేళకే. తల్లీ తండ్రి, కొడుకు, కోడలు – వీళ్ళు ఎవరి హద్దుల్లో వారుంటేనే, మర్యాదలు జరిపించడం న్యాయం; గాని ఓ పాపాత్ముడికి ఎంత దగ్గరయినా, సాంప్రదాయ మర్యాదలు అవసరం లేదు, అని హెచ్చరించిన రచయిత్రికి ధన్యవాదాలు.

– *గాదె లక్ష్మమ్మ (బరంపురం)*

ఈ అభిప్రాయం తెల్పడం ఆలస్యమైనది. 'కూనాయి రేగడి'ని రెండుసార్లు చదవవలసి రావడమే కాక నింపాదిగా ఆలోచించవలసి వచ్చింది. రచయిత పేరు తెల్పకుంటే అది బహుశః నా గురువర్యులు శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రిగారు బందరు రోజుల్లో వ్రాసిన కథ అనుకునేవాడిని. సాహిత్యంలో సందిగ్ధత సాధారణంగా ఒక లోపం కాని యిక్కడొక ఉద్దేశింపబడిన అలంకారం. శ్రద్ధతో చదివే వారి మనసులను జట్టిగొనే జటిలత. అయితే ఒక తేడా! మల్లాది వారు సకల ప్రకృతినీ పాత్రల సంభాషణలలో కథకుని కథనంలో చిత్రిస్తే యార్లగడ్డ వారు మాటలు ముక్తసరి పెట్టి, వర్ణనతో కళ్ళకు కట్టారు. ఇద్దరూ కృష్ణాతీర ప్రసాదులే కదా!

– *వే.ఆ.కృ. రంగారావు* (చెన్నయ్)

'రచన' జూన్ 2007 సంచిక – సాధారణంగా ఆర్ట్సుకి సైన్స్‌కి చాలా గావ్ ఉంటుంది. తెలివైన పిల్లలు సైన్స్‌కి, కొంచెం తక్కువ వాళ్ళు ఆర్ట్సుకి వెళ్ళడం జరుగుతుంది. ఇన్‌ఫాక్ట్, ఇది ఒక రాంగ్ పర్‌సెప్షన్ అని తెలియజేసే ఒక చక్కటి ఉదాహరణ జె.కె. మోహనరావుగారి వ్యాసం 'గర్భ కవిత్వం'. కంప్యూటర్ సైన్స్‌కి ఉండే గ్లామర్ తెలుగు లిటరేచర్‌కి లేకపోవడం శోచనీయం. ఈ గర్భకవిత్వం వేరే విధంగా చూస్తే కంప్యూటర్ సైన్స్‌లో ఈ రోజున చాలా ముఖ్యమైన క్రిప్టోగ్రఫీ అనే అంశం. ఛందస్సులో వృత్తాలు ఎంతటి ప్రాధాన్యత వహిస్తాయో Algebra over finite fileds", "Cyclic groups" వంటివి cyptography కి అంతే ప్రాధాన్యం వహిస్తాయి. In other words, గర్భకవిత్వం వ్రాసే తెలుగు పండితుడు, encryption చేసే cryptologist సరిసమానమైన మేధస్సు కలవారే. "పండితః బహు విధాని వదంతి" అన్నది ఎంతో సత్యం. Unfortunately, మనం

తమాషాగా "ఆల్జీబ్రా గుండె గాబ్రా" అని పిల్లలని భయపెట్టేస్తాం. It is time for us to look at our education / value system from a broder perspective.

*డా. ఎ. రమాకళ్యాణ్ (తిరుచ్చి)*

ఆగస్టు నెల 'రచన'లోని కథాపీఠంలో ప్రచురించిన పాలపర్తి లక్ష్మిగారి కథ "అనుబంధాలు" చాలా బాగుంది. ఈ కథ చదువుతుంటే గతంలో జరిగిన సంఘటన గుర్తుకువచ్చి మమ్ములను ఆనందింప చేసింది. ప్రస్తుత కాలంలో విభక్త కుటుంబాలలో ప్రేమలు, అనురాగాలు, అనుబంధాలు కనుమరుగవుతున్నాయి. ఇంతటి మంచి కథను రచించిన రచయిత్రిగారికి, ప్రచురించిన మీకు మా అభినందనలు.

ఆగస్టు కవరు పేజీపైన రావిశాస్త్రిగారు రాయని కథ : దణ్ణం, 80వ పేజీ అని ప్రకటించారు. కాని ఈ సంచికలోనే ఆ కథను ప్రకటించలేదు. ఆగస్టు సంచికను రావిశాస్త్రి గారి జ్ఞాపకార్థం ప్రత్యేక సంచికగా ప్రచురించడం బాగుంది. కాని పత్రిక పూర్తిగా కథల పేర్లు మరియు బొమ్మలతో నిండిపోయింది. వివిధ పత్రికలలోని కథా భాగాలను (ఒకటి, రెండు పేరాలు) యధాతథంగా (అంటే పాత సంచికలోని అక్షరాలతోనే) ప్రచురించారు. కొన్ని అక్షరాలు చదవడం చాలా కష్టంగా ఉన్నాయి. దానికంటే తిరిగి కొత్తగా ముద్రించి వుంటే ఇంకా బాగుండేది. అన్ని బొమ్మలను ప్రచురించకుండా కొన్ని కథలను పూర్తిగా ప్రచురించి ఉంటే ఇంకా బాగుండేదని అనుకొంటున్నాము. మా అభిప్రాయాన్ని పరిశీలించి, ముందు ముందు ప్రచురణలలో తగిన మార్పులు వస్తాయని ఆశిస్తున్నాము.

*– కె.వి. ప్రసాద్ (టి.బి.డ్యాం)*

*('రావిశాస్త్రి పరిణామ దశ – కొన్ని జ్ఞాపకాలు' వ్యాసంలో అంతర్భాగం ఆ కథ. అది రావిశాస్త్రిగారు రాయని – చెప్పిన కథ. రావిశాస్త్రిగారి రచనలను మరోసారి గుర్తు చెయ్యడమనే లక్ష్యంతో ఆ సంచిక అలా తయారుచేయబడింది. అవన్నీ గుర్తుతెచ్చుకుని 'రచనా సాగరం' కొని మళ్ళీ మళ్ళీ చదవుకునే అవకాశానికి దోహదపడడమే ప్రధానోద్దేశ్యం. – సం॥)*

గత ఆర్నెల్లుగా నేను దేశంలో లోని కారణంగా 'రచన'లు డిటైల్డ్‌గా చదవడం మిస్సయినాను. ఇంటర్‌నెట్‌లో కొద్ది కొద్దిగా చూడడం మాత్రమే తటస్థించింది. నేను 'రచన'కు 'రచన' పుట్టినప్పటి నుంచీ పాఠకుణ్ణి. పాఠకుణ్ణే గాదు అభిమానిని.

ఫిబ్రవరి 2007 నెల 'రచన'లో నా కథ 'రాబందు' ప్రచురించినందుకు మిక్కిలి కృతజ్ఞతలు. (నేను తిరిగి వచ్చాకనే ఆ కథ చూసినందున మీకు కృతజ్ఞతలు తెలపడం గూడ ఆలస్యంగానే చేస్తున్నాను). అంతకు ముందు ఆ కథ గురించి సాహితీవైద్యంలో వసుంధరగారు చాలా ప్రోత్సహకరంగా విశ్లేషించారు. ఏమాత్రం మార్పులేకుండా 'రచన'లో ప్రచురణకు స్వీకరించినట్లుగా తెలిపి నాకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చినారు. మీరు మరీ ఎక్కువ సహృదయతతో ఆ కథను 'కథాపీఠం' కథగా ఎంపిక చేసినందుకు ఎన్నో వందనాలు. ఈనాటి సాహితీ ఎడారిలో మీ పత్రిక ఓ కథల ఒయాసిస్సు. ఏమాత్రం స్థాయి తగ్గకుండా, ఇన్నేళ్ళు, అదీ ఒంటి చేతి మీద మీరు పత్రిక నడపడం – మీ ధృఢ దీక్షకు నిదర్శనం. 'ధీరుల్ విఘ్నానిహన్యమానులగుచున్ ధృత్యున్నతోత్సాహులై ప్రారబ్ధార్థములుజ్జగింపరుగదా' అనే భర్తృహరి సూక్తికి మీరు సాక్షాత్తు దృష్టాంత ప్రాయులు – కథానిలయ నిర్వహణకు సహకారంలోనేమి, రావిశాస్త్రి పురస్కార విషయంలోనేమి – ఇంకా ఇలాంటి అనేక ఉత్తమ కార్యాల్లో మీ చొరవ ఆనందం కలిగిస్తుంది.

మీకు కృతజ్ఞతలు తెల్పడానికి మాటలు చాలడం లేదు.

*– సిహెచ్.వి. బృందావనరావు (విజయవాడ)*

సెప్టెంబర్ 2007 'రచన' సంచికలోని ఉత్తరాలలో "కొండవాగులో బంతి" అనే కథ మీద రమణిగారి అభిప్రాయం అభినందింపదగినదే అయినా వాస్తవానికి దూరంగా ఉంది. కథకి భాష ఆయుధమై పరిస్థితులకు దగ్గరగా ఉండాలన్నది నా అభిప్రాయం. ఈ కథలోని పాత్రలు ప్రవాసాంధ్రులు కావడం వల్ల ఆంగ్ల భాష వారి దైనందిన జీవితాల్లోకి చొచ్చుకుపోయి ఉండడం చేత బహుశా రచయిత ఆంగ్ల పదాలను వాడాల్సి వచ్చి ఉంటుంది. ఏది ఏమైనా కథావస్తువును చక్కగా చెక్కిన శిల్పి సుబ్రహ్మణ్యంగారు అభినందనీయులు.

*– శ్రీనివాస్ (బెంగుళూరు)*



# అనగనగా ఒక ప్రేమకథ

**డాక్టర్. ఎమ్. సుగుణరావు**

మొదటిసారి కంప్యూటర్ క్లాసులో ఆమెను చూడగానే ఎక్కడో చూసినట్టనిపించింది. ఆమె చెపుతున్న పాఠం వినకుండా ఆమెనే చూస్తూ కూర్చున్నాను. కాసేపటికి నేను చేస్తున్నదేమిటో ఆమెకు అర్థమయింది. కోప్పడుతుందనుకున్నాను. నవ్వేసి ఊరుకుంది.

ప్రపంచీకరణ నేపథ్యంలో విద్యార్థులకు పాఠాలు చెప్పే మాస్టార్లు కంప్యూటర్ల నించి తప్పించుకోలేకపోతున్నారు. అలా నన్నూ యూనివర్శిటీ వాళ్ళు కంప్యూటర్ క్లాసులకు తోలారు. ఫలితంగా మంజులతో స్నేహం. నేను క్లాసులకు లేటు కావడంతో నాకు ప్రత్యేకంగా ఆమె క్లాసులు తీసుకుంటోంది. అలా ఏకాంతంలో ఆమెతో మరింత స్నేహం పెరిగింది.

వారం తర్వాత, "ఇంత అందమైన ముఖానికి బొట్టు వుంటే ఎంత బావుంటుంది...!" అన్నాను చనువు పెరగడంతో.

"మేం మతం పుచ్చుకున్నాం. మా ఇంట్లో పెట్టుకోన్విరవు..." అంది.

అమె మాటలకు షాక్ కలిగినా సంతోషం వేసింది.

"మా చెల్లెలూ పెట్టుకోదు. మేమూ మతం పుచ్చుకున్నాం." అన్నాను.

"తెలుసు..." అందామె క్లుప్తంగా.

"తెలుసా" అంటూ ఆశ్చర్యపోయాను.

"ఔనండీ... శ్యామ్‌గారు... మీరు మొదటిరోజు క్లాసుకు వచ్చినపుడే గుర్తుపట్టాను... మీ చెల్లాయి, నేను మిషన్ హైస్కూల్లోనే కదా చదువుకున్నాం. కాలవ అవతలే కదా మీ ఇల్లు... రోజూ మీ చెల్లిని మీరు సైకిలు మీదే తీసుకొచ్చి దింపేవారు.." అంది.

అపుడు గుర్తొచ్చింది. ఈ అమ్మాయి కెనాల్ పేటలో వుండే శాంతయ్య కూతురని.

వంతెన కింద ఎండలో చెమటలు కక్కుతూ చెప్పులు కుడుతూ నిరంతరం శ్రమపడే శాంతయ్య కూతురు మంజుల నేడు ఏసి గదిలో కంప్యూటర్ పాఠాలు చెప్పే టీచరుగా. మంచి సామాజిక పరిణామం' అనుకున్నాను.

"ఇప్పుడు మీ నాన్నగారేం చేస్తున్నారు?" అన్నాను.

"వంతెన క్రింద షాపు మూసేసారు. అన్నయ్య కువైట్ వెళ్ళాడు. నాన్న మెయిన్ రోడ్డులో జోళ్ళ షాపు తెరిచారు. నేను డిగ్రీ తర్వాత కంప్యూటర్ కోర్సు చేశాను. కువైట్ వెళదామనుకున్నాను. అమ్మకు ఇష్టం లేదు. ఈ సెంటర్‌లో జాబ్ రావడంతో వైజాగ్ వచ్చాను. మావయ్య వాళ్ళ ఇంట్లో వుంటున్నాను."

ఆమె మాటలకు ఆనందం కలిగింది.

స్నేహం మరింత పెరిగిన కొన్ని రోజుల తర్వాత బాగా ఆలోచించి, "నన్ను పెళ్ళి చేసుకోవడం ఇష్టమేనా" అన్నాను.

"ముందు మా ఇంట్లోవాళ్ళను అడగండి" అంది.

ఆ రోజే కాలేజికి శలవు పెట్టి ఊరు ప్రయాణం అయ్యాను.

❖ ❖ ❖

చాలా సంవత్సరాల తర్వాత కెనాల్ పేటలోకి అడుగు పెట్టాను. కెనాల్ పేటలో వచ్చిన మార్పులు చూసి ఆశ్చర్యం వేసింది. చాలామంది కువైట్ వలస వెళ్ళిన తర్వాత ఇళ్ళన్నీ డాబాలుగా, మేడలుగా రూపాంతరం చెందాయి. దళితవాడగా పిలవబడిన కెనాల్ పేట నేడు ధనికవాడ అయింది. హర్షించతగ్గ మార్పే.

మంజుల చిన్నతనంలో నేను చూసిన తాటాకిల్లు స్థానంలో రెండంతస్థుల బిల్డింగ్. మంజుల తండ్రిగారు నన్ను సాదరంగా లోపలకు తీసుకెళ్ళారు. అరగంట వరకూ నా మనస్సులో మాట బయటపెట్టలేదు.

ఇక వచ్చేముందు చెప్పాను – "మంజులను పెళ్లి చేసుకుందామనుకుంటున్నాను. మీ ఉద్దేశ్యం..." అంటూ ఆగాను.

"బాబూ నాకేమీ అభ్యంతరం లేదు. మీరు బాగా చదువుకున్నవారు. ముందు ఇంట్లో వాళ్ళను ఒప్పించండి... నేను మీరడిగినంత కట్నం ఇస్తాను"

"నేను కట్నాలు తీసుకోను" అన్నాను ఆవేశంగా.

ఆయన నవ్వుతూ, "నాకు ఒక్కతే కూతురు. నా కూతురుకు ఇవ్వాల్సింది ఇస్తా" అన్నాడు.

"అలాగే" అంటూ ఆయననించి శలవు

తీసుకున్నాను.

ఇంటికొచ్చాను. నాన్నతో మంజులతో పెళ్లి గురించిన విషయం ఎలా మాట్లాడాలా అనే మీమాంశలో వున్నాను. ఆ అవకావం ఆయనే ఇచ్చాడు.

"వరేయ్... మన లాజరస్‌గారు, అదే బాంకులో మేనేజర్... మనకు దూరపు చుట్టరికం, వాళ్ళమ్మాయిని నీ కిద్దామను కుంటున్నారు. ఆ అమ్మాయి బియస్సీ బియిడి. జిల్లా పరిషత్ స్కూల్లో పనిచేస్తోంది. వైజాగ్ బదిలీ చేయించుకోవచ్చు"

నాన్న చెప్పుకు పోతున్నాడు..

వెంటనే అన్నాను – "మంజుల అని ఈ ఊరమ్మాయి వైజాగులో పనిచేస్తోంది, చాలా బావుంటుంది. ఆమెను పెళ్ళి చేసుకుందామనుకుంటున్నాను"

"ఎవరా అమ్మాయి...?" అన్నాడు నాన్న ఆశ్చర్యంగా.

"కెనాల్ పేటలో వుండే శాంతయ్య కూతురు."

క్షణంలో ఆయన ముఖం ఎర్రబడింది. ముక్కుపుటాలు అదిరాయి.

"ఏరా...! నీకు ఆ వంతెన క్రింద చెప్పులు కుట్టే శాంతయ్య కూతురే దొరికిందా...?" అన్నాడు కోపంగా....

"ఇప్పుడు ఆ పని మానేశాడు... అయినా అది సిగ్గు పడాల్సిన పనా...? ఇపుడు వాళ్ళబ్బాయి కువైట్ వెళ్ళాడు... వారి స్టేటస్ మారింది. నీకు కావాల్సింది అదేగా..." అన్నాను కోపంగా.

"వాళ్ళెంత సంపాదించినా, మన వాళ్ళు కాదు.." అన్నాడు నాన్న.

నా బుర్రలో విస్ఫోటనం.

"తప్పు నాన్నా... నువ్ ఇలా మాట్లాడడం... వాళ్ళదీ... మనదీ ఒకటే కులం... 1935లో జారీచేసిన షెడ్యూల్‌లోని 439 కులాల జాబితాలో వాళ్ళదీ, మనదీ వుంది... మన మధ్యే ఇలాంటి అసమానతలుంటే సాంఘీక న్యాయం ఎలా వస్తుంది" అన్నాను గట్టిగా.

"వరేయ్ రెండు.. రెండే... మూడు మూడే, రెండెప్పుడూ మూడు కాదు.." అన్నాడు నాన్న ఇంకా గట్టిగా.




**179**

**పాఠకవర్యులారా!**

**కథాప్రహేళికలో కలం పెట్టండి!!**

- 'కథాప్రహేళిక'లో ప్రకటింపబడే కథల మీద రెండు పేజీలకు మించని విశ్లేషణలు పంపాలి.
- బహుమతి పొందిన రెండు విశ్లేషణలకు చెరొక నూటపదహారు రూపాయలు విలువచేసే కథా సంకలనాలను అందజేయడం జరుగుతుంది.

**కూపను జతచేయడం మరువకండి!**

**ముగింపు తేది : 10 - 11 - 2007**

నా మెదడు కాసేపు పనిచెయ్యడం మానుకుంది.

"నేను రెండు... మంజుల మూడు... అంటే మేం కలవలేమా..!"

నాలో కొద్దిగా నైరాశ్యపు నీడలు. ఇంట్లోంచి బైటకు నడిచాను. దాసుగారు గుర్తు కొచ్చారు. ఆయన మా నాన్న స్నేహితుడు. మా వీధి చివరే వుంటున్నారు. నా బాధ ఆయనకు చెప్పుకుందామని పించింది. ఇంట్లోకి వెళ్ళేసరికి ఏదో పుస్తకం చదువుతూ కనిపించాడు. వెంటనే నేను గుర్రం జాషువాగారి కవిత ఆయనకు వినిపించాను.

*"దేవుడొకడు మాకు దేవళములు రెండు*
*దేశమొకటి మాకు తెగలు రెండు*
*మాలక్రీస్తుని కన్న మాదిగ క్రీస్తుడే*
*యరవీసె గొప్పవాడనియె నొకడు.*
*మాల బోధకు డెన్నడో మాదిగింట*
*కుడిచినాడని యమ్మాలగూడెయునకు*
*నెడముగా నుంచి దాహంబు నీయరనుచు*
*గుసగుసలు గల్గునిది తెల్చికొనుట లెస్సు..."*

నా కవిత విని ఆయన తలెత్తి చూసి, "బాబూ మీ నాన్న ఇప్పుడే ఫోన్ చేసి నీ ప్రేమ కథ గురించి చెప్పాడు... అవును ఇది ప్రేమ కథే. మన జాతి జనుల మధ్య విద్వేషం పోయి అందరం ప్రేమించుకోవాలంటే నీ లాంటి వారి ప్రేమ కథలు విజయవంతం కావాలి." అన్నాడాయన.

"మరయితే ఎందుకండీ ఈ వైరుధ్యాలు..." అన్నాను ఆవేశంగా.

"అది మన తప్పు కాదు. మన మాల మాదిగల్ని అనాదిగా సమాజం ఉమ్మడి పేర్లతోనే పిలిచింది. వేదకాలంలో ఆర్యులనీ, పురాణాల యుగంలో అవర్ణులనీ, స్మృతులు ప్రాచుర్యంలోకి వచ్చే సమయంలో చండాలురనీ, మధ్యయుగంలో శ్వపచులనీ, స్వాతంత్ర్యకాలంలో హరిజనులనీ, నేటి ఆధునిక కాలంలో దళితులనీ.... అయితే రాజకీయ లబ్ధి కోసం ఏర్పడిన ఉపకుల సంక్షోభం వచ్చేసరికి మన ఉమ్మడి పేర్లు మన పేర్ల చివర తగిలించుకునే స్థితికి చేరుకున్నాం. ఈ నేపథ్యంలో మన గుడి వీధికి, కెనాల్ పేట్‌కు సంఘర్షణలు తలెత్తాయి. నెల క్రితం గుడి వీధి కుర్రాడు కెనాల్ పేట అమ్మాయిని పెళ్ళిచేసుకునే సరికి తలలు నరుక్కునే వరకూ వెళ్ళేరు. ఇంకా ఆ గొడవ అలానే వుంది. అయినా తప్పదు... ఇలాంటివి జరగాలి... తప్పని సరి.... నువ్ ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకో భయపడకు..."

ఆయన చెప్పడం ముగించాడు. ధైర్యం చెప్పినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసి ఇంటికి బయలుదేరాను. ఇంటికి వెళ్ళేసరికి గుమ్మం ముందు నించుని ఏడుస్తూ అమ్మ ఎదురయ్యింది.

"బాబూ... నాన్న చెప్పినట్టు వినరా.. నాకేదో భయంగా ఉంది. కెనాల్ పేటకి మన వీధిలో వాళ్ళకీ పడడం లేదు." అంటూ

ఏడ్చింది.

అమ్మ ఏడుపుతో దాసుగారిచ్చిన ధైర్యం నీరు కారింది. ఇక ఇంట్లో వుండలేక ఆ రోజే వైజాకు తిరిగొచ్చాను.

❖ ❖ ❖

దప్పుల చప్పుడు చెవులు రెండూ మూసుకున్నాను. దూరం నించీ వస్తున్న చప్పుడు క్రమేపీ దగ్గరయింది. వేలకొలదీ శబ్దాలు గుండెల మీద దబదబమని బాదు తున్నట్టు ... మరణమృదంగ నాదం... 'తన్నండి... నరకండి... చంపండి...' ఎన్నో గొంతుకలు చుట్టుముట్టాయి... కళ్ళు తెరిచేసరికి గడియారం ఐదు చూపిస్తోంది.

'మైగాడ్... ఇది కలా... ఊళ్ళో సంగ తులు గురించి ఆలోచిస్తుంటే వచ్చిందా ఈ కల....!

లేచి మంచినీళ్ళు తాగాను. పూర్తిగా తెల్లవారింది. వాతావరణం నిర్మలంగా, నిశ్శబ్దంగా కల తాలూకు కల్లోలం నుంచి బైటపడడానికి పచార్లు చేస్తున్నాను.

''సార్ పేపర్'' అంటూ కేక వినిపించేసరికి తలుపు తీసి బైటకొచ్చాను. పేపరందుకుని చూస్తున్నాను. తిరగేస్తుంటే మధ్య పేజీలో చిరపరచితమైన ముఖం. ఆ ఫోటో నా ఆప్తమిత్రుడు శేషుది. గబగబా చదివాను.

అశృతాంజలి
పుణ్యమూర్తుల శేషు
జననం : 1.9.1970
మరణం : 20.5.2004
దశాహం : 30.5.2004
సపిండీకరణం : 1.6.2004
నీ ఆత్మ శాంతికై ప్రార్థిస్తూ
తండ్రి : దీక్షితులు
తల్లి : వెంకటలక్ష్మి
చెల్లెళ్ళు : గాయత్రి, అనూరాధ

ఆ వార్త చదవగానే నా మనసు మనసు లో లేదు. మెదడు మొద్దుబారింది. నా ప్రాణమిత్రుడు చనిపోయాడనే విషయం

(మిగతా భాగం పత్రికలో చదవండి)



## అనువాద కథ

# జీవితం ఇట్లా ఎందుకైంది?

**అ**భివృద్ధిని కొలిచే కొత్త కొత్త కొల బద్దల్ని శేఖర్ ఎప్పటికప్పుడు కనిపెడుతూ ఉంటాడు. అవసరమైనప్పుడు వాటిలో సవరణలు కూడా చేస్తూంటాడు. మరి ఊరికే కూర్చుని చేసేదేముంది? దేశం అభివృద్ధి చెందుతోంది. ఇరవై ఒకటో శతాబ్దాన్ని చేరుకున్నాం. చెట్టు చేమలూ, పశుపక్ష్యాదులూ, నదులూ, ఆనకట్టలూ, పెట్రోలు, గ్యాసూ – ఇవన్నీ ఎంత అవసరమైనవో ప్రభుత్వానికి తెలియక పోలేదు. మరలాగే ఎప్పుడో ఒకప్పుడు దానికి చదువుకున్న యువకుల ప్రాముఖ్యత కూడా తెలియకపోదు! ఆశని వదలుకో కూడదు. అవునా శేఖర్? అలా అనుకోక పోతే రాజద్రోహం అవదూ? శరీరంలోని భాగాలన్నీ వదులైపోయాయి. ఏదీ పని చెయ్యడం లేదు. ఆకలితో మాడే పొట్టలోంచి కేక కూడా బైటికి రాదు! ఓపిక లేదు. నోరు మెదపకుండా చచ్చిపోవడం వీలవు తుందేమో! మరి ప్రభుత్వానికి విరుద్ధంగా నినాదాలు చెయ్యటం వీలవుతుందా? ఒద్దు శేఖర్, ఒద్దు! ఏడవకు! ఎలాగో ఒకలాగ పొట్ట గడుపుకో, అంతే. నువ్వు చెయ్యాలనుకుంటున్న పెద్ద పెద్ద పనుల్ని మర్చిపో. రోజులు మారిపోయాయి. ఇప్పుడు భాషా, ఆలోచనలూ, అన్నీ మారిపోయిన యుగంలో బతుకుతున్నాం. పిహెచ్.డి. చేసి, బంట్రోతు ఉద్యోగం చేసినా, 'బాగుపడ్డాడు' అనే అంటారు. నువ్వొక్కడివే ఇలా ఉన్నావనుకుంటున్నావా? ఈ దేశంలో రాళ్ళూ రప్పలూ కూడా ఉపయోగకరమైన వస్తువులే, కానీ చదువు సంధ్యలున్న యువకులు శుద్ధ దండగ! దేశానికి నీ అవసరం లేదు అనేదాన్ని నువ్వు అంగీకరించక తప్పదు. నువ్వు ఇంకేదైనా చెయ్యి. అంటే నీ కలల్ని మార్చుకుని, వాటితో నీ ఆశల్ని పెంచుకుంటూ ఇంకొన్నాళ్ళు కాలక్షేపం చెయ్యి. ఇదే చేదు నిజం... చెయ్యటానికి ఇంకే పనీ కనిపించడం లేదు.

❖ ❖ ❖

గత పదమూడు రోజుల్నించి శేఖర్ ఇంట్లోకొచ్చేముందే మొహం వేలాడేసుకుని వస్తున్నాడు. దానిక్కారణం, పదమూడు రోజుల క్రితం అతని రిజల్ట్సు వచ్చాయి, ఫెయిలయ్యాడు. ఎవరైనా 'ఏమయింది?' అని అడుగుతారేమోనని జాగ్రత్తపడుతూ ఉంటాడు. అతని మొహం చూసే, ఇంట్లోవాళ్ళకి విషయం అర్థమైపోవాలని అతని ప్రయత్నం. మధ్యాహ్నం మూడు గంటల దాకా అతని తండ్రి, రామావతార్ బాబు, ఆఫీసులో ఉంటాడు. అందుచేత ఆ రోజు మొహం వేలాడేసుకు వెళ్ళక్కర్లేదని అతను అనుకున్నాడు. పైగా ఇవాళ పీ.ఓ.లో వేకెన్సీ ఉందని తెలిసి అతను కొంచెం సంతోషంగా కూడా ఉన్నాడు.

కానీ దురదృష్టం వెంటాడుతుంటే ఎలాంటి వారైనా తప్పులు చేస్తారు. అతను వీధి తలుపు తోసుకుని అనుకోకుండా ఈల వేస్తూ లోపలికి అడుగు పెట్టాడు. సాధారణంగా అతను ఈల వెయ్యడు. తలుపు పూర్తిగా తెరిచేసరికి అతని పై ప్రాణాలు పైనే పోయాయి. తండ్రి తలుపు కెదురుగ్గా కూర్చుని ఉన్నాడు. మరుక్షణం శేఖర్ మొహం దిగులుగా వేలాడేశాడు.

''అయ్యగారు రోడ్లు కొలవటం అయిందా? నన్ను చూడగానే మొహం అలా వేలాడిపోయిందేం?''

జవాబు చెప్పకుండా తన గదిలో దూరితే తండ్రి కోపం ఇంకా పెరిగిపోతుందనుకుని, శేఖర్ అక్కడే కుర్చీలో కూలబడ్డాడు....

"ఇవాళ త్వరగా వచ్చేశావేం నాన్నా? సమ్మె చేశారా?"

"వును నీ కోరిక అదే, జీవితాంతం సమ్మె ఉంటే బావుణ్ణనుకుంటావు! ఇవాళ కాస్త ముందుగా వచ్చాను కాబట్టి తెలిసి పోయింది. అయితే నువ్వు మధ్యాన్నాలు కూడా ఊరికే తిరుగుతూ ఉంటావన్న మాట!"

"లేదు నాన్నా! ఇవాళ ఒక వేకెన్సీ

(మిగతా భాగం పత్రికలో చదవండి)

హిందీ : విపిన్ కుమార్ శర్మ
తెలుగు : ఆర్. శాంత సుందరి

# సలీం చెప్పున్న సీక్వెల్ కథలు

# రాణీగారి కథలు

## దీపావళి సంచికలో ప్రారంభం

చందాదారులు కండి!
కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

12 సంచికలకు :: రు. 216 మాత్రమే!
(రు. 24 ఆదా!)
24 సంచికలకు :: రు. 408 మాత్రమే!
(రు. 72 ఆదా!)
36 సంచికలకు :: రు. 612 మాత్రమే!
(రు. 108 ఆదా!)
48 సంచికలకు :: రు. 816 మాత్రమే!
(రు. 144 ఆదా!)
60 సంచికలకు :: రు. 1020 మాత్రమే!
(రు. 180 ఆదా!)
100 సంచికలకు :: రు. 1500 మాత్రమే!
(రు. 500 ఆదా!)
జీవిత చందా : రు. 6000 మాత్రమే!

విదేశీ చందా వివరాలు:

ఎయిర్ మెయిల్ ద్వారా
12 సంచికలకు
US $ 54 (or) equivalent Ind. Rupees (US $ 18 ఆదా!)
60 సంచికలకు
US $ 250 (or) equivalent Ind. Rupees (US $ 110 ఆదా!)
*జీవిత చందా :* US $ 400 (or) equivalent Ind. Rupees
గమనిక :విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

## చందా కూపను
(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు :.....................................................................................
పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా : ..............................................................
.....................................................................................................
.............................................................................................
ఫోన్ నెం. : పిన్ [ ][ ][ ][ ][ ][ ]

Sub. Code No. [ ]
Amount Rs..................................................................
D.D/Cheque/M.O. No : ......................... Date.................
To be drawn in favour of "**RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add Rs. **50/-** (for amounts upto Rs. 1000/-) and Rs.**65/-** (for amounts above Rs. 1000/-) towards Bank collection charges.

Receipt No. :
Date : Siganture

179

1-9-286/3,
విద్యానగర్,
హైదరాబాద్ - 500 044

Your e-mail ID : .................................................................

# దీనికి పాత సాఫ్ట్‌వేరే పనిచేస్తుంది!

**మస్తకమనే హార్డ్‌వేర్‌కి అర్థవంతమైన సాఫ్ట్‌వేర్స్‌లో ముఖ్యమైనది పుస్తకం - వసుంధర**

బెజవాడ స్టేషన్లో దిగాను. దారి పొడుగునా నాతోనే ఉన్న వాన నాతో పాటు ఈ ఊర్లోనూ దిగింది. హోటల్ గదికి చేరి ప్రయాణ బడలిక తీర్చుకొని బయట కొచ్చేసరికి సాయంత్రం ఆరు అయింది. లైట్ల వెలుతురులో ఊరు చిత్రంగా అన్పించింది. ఎటు చూసినా అన్నింటా కొత్త ముస్తాబే – ఎటొచ్చీ ఏదీ పూర్తి కాకపోవడం అన్నీ సగం సగం పూర్తయినట్టు.

ఒక్క ఊరినే కాదు, దేన్నయినా – చివరికి మనుష్యుల్ని అయినా – ఇలా చూడాలంటే ఇబ్బందే. అయితే – ఇంతకు ముందు ఉన్నట్టు అయినా పర్వాలేదు, లేకుంటే జరుగుతున్న మార్పు ఏదో అది పూర్తి అయ్యాక చూసినా పర్వాలేదుగాని ఏదీ ఒక తీరు అంటూ లేకుండా పడుతూ లేస్తూ చేసే ఈ సగం సగం పరుగు వంటి నడ కంటే ఎందుకో చెప్పలేనంత చిరాకు. వాన వెలిసింది. సన్నటి గాలి వీస్తోంది. రోడ్డుకు అవతల ఉన్న వైన్‌షాపు కిటకిటలాడుతూ ఉంది. దాని ముందు ఆగివున్న రకరకాల మోటారు సైకిళ్ళు, స్కూటర్లు – మధ్య తాగి పడేసిన డిస్పోజబుల్ గ్లాసులు గాలికి తారురోడ్డు మీద ఊగిసలాడుతున్నాయి. అటే చూస్తున్నాను. షాపులోకి, బయటికి బొంగరంలా తిరుగుతున్నాడు. పొడుగు నిక్కరు వేసుకున్న ఒక పొట్టివాడు. సన్నగా రివటలా వుండి షాపు ముందు ఎర్రటి మాంసం వేలాడదీసుకొని ఉన్న బండి దగ్గరకు వచ్చి ఏవేవో తీసుకొని లోనికి వెళ్తున్నాడు. పంపు క్రింద తడిసిన పిచ్చుకలా ఉన్న వాడి వయసు పోల్చుకోవడం కష్టం అన్పించింది. ఎందుకో – ఇటువంటి వాళ్ళ పెళ్ళాలు వీళ్ళను ఎలా చూసుకుంటారో అన్పించింది. అతన్ని చూసినప్పుడు నాకు అలా అందుకు అన్పించిందో నాకూ తెలీదు.

పెళ్ళి ముహూర్తం ఎప్పుడో రాత్రి రెండు తర్వాత. ఏ ఎనిమిది గంటలప్పుడో వెళ్ళి కన్పించివస్తే సరిపోతుంది. వచ్చిన పని అయిపోయినట్టే. నడుస్తున్నాను. ఇరవై ఏళ్ళు దాటిపోయి వుండవచ్చు ఈ ఊరు వచ్చి. ఎప్పుడో రంగా హత్య తదనంతరం జరిగిన గొడవలకు ముందు ఒక మిత్రుడి పెళ్లికి రావడమే. మళ్ళీ ఇప్పుడూ పెళ్ళికే. నిజానికి దీనికి వాసంతి రావల్సింది. ఇది తన స్నేహితురాలి కూతురు పెళ్ళి. ఇవ్వాళే తన డిజర్టేషన్‌కి యూనివర్సిటీలో వైవా ఉండ డంతో, హిందూపురం నుండి తను బెంగు ళూరుకు ఆమె తరపున నేను బెజవాడకు రావల్సి వచ్చింది. ఫుట్‌పాత్ మీద నడుస్తు న్నాను. వరుసగా చెప్పుల దుకాణాలు. లీలగా బాగా పరిచయమున్న చోటికి వచ్చినట్లు అన్పించి నడక ఆగిపోయింది.

ఎదురయినసర అతన్ని అడిగాను.

'అలంకార్ థియేటర్ ఎక్కడ?'

అతడో క్షణం నా ముఖంలోకి చూసి ఎదురుగా ఉన్న అలంకార్ చూపించాడు – సర్దుకొని 'బుక్ షాప్స్... ఓల్డ్ బుక్ షాప్స్... లెనిన్ సెంటర్ ఎక్కడ?'

'కుడికి తిరిగి వంతెన దాటాలి' అతను వెళ్ళిపోయాడు.

అలంకార్ వైపు చూశాను. చాలా పెద్ద కాంప్లెక్స్ అయిపోయింది. కొన్నాళ్ళ క్రితం ఇక్కడ్నించి వచ్చిన ఎవరో చెప్పినట్టు గుర్తు – ఇప్పుడు పాత పుస్తకాల షాపులు అన్నీ ఒకే చోట లెనిన్ సెంటర్లో పెట్టారని. వంతెన దాటాను. కుడివైపున వరసగా బారులు తీరినట్టు ముందు పూలదండల దుకాణాలు తర్వాత పుస్తకాలు. పూలూ పుస్తకాలు ఒక్కచోటే! వాన వల్లనేమో దుకాణాల వద్ద పెద్దగా అలికిడి లేదు. ఖాళీగా వున్నాయి. వాటిలోకి చూసుకుంటూ వాటి ముందే నడుస్తున్నాను. మధ్యమధ్యలో చిన్న చిన్న గుంటల్లో నిలిచిన వాన నీటిని దాటు కుంటూ ఇనుప ర్యాకుల్లో నిలువుగా సర్దిన పుస్తకాల వెన్నుల మీద ఉన్న పేర్లను పైపైనే చూస్తూ ముందుకు నడుస్తున్నాను. ఎక్కువ కంప్యూటర్ లాంగ్వేజ్‌వి, ఇంజనీరింగ్‌వి, మిగతా కోర్సుల టెక్ట్స్‌లు, గైడ్లు కన్పిస్తు న్నాయి. బేరాలు లేకపోవడంతో కొందరు పక్క షాపుల వాళ్ళతో భాతాఖానీల్లో ఉన్నారు.

ఒకరిద్దరు 'ఏమికావాలాసార్' అంటూ పలుకరించారు. నేను చిరునవ్వు నవ్వుతూ

## కథాపీఠం

చేత్తో చిన్నగా ఏమీ వద్దు అన్నట్లు వాళ్లను దాటుకుంటూ ముందుకు కదిలాను. ఒక షాపును దాటబోతూ కుడికాలిని ముందుకు వేయబోయి ఎదురుగా ఉన్న నీటి గుంటను, అదే క్షణంలో ఎదురుగా ఉన్న షాపులో వెలుగుతున్న బల్బు క్రింద ఉన్న చలం 'మైదానం' రెండింటినీ ఒక్కసారే చూసి అడుగు వెనక్కి తీసుకున్నాను.

షాపు ముందు వేసి వున్న పాత కొబ్బరి పీచు పట్టా మీద బూట్ల కాళ్ళు శుభ్రంగా తుడుచుకొని లోపలికి వెళ్ళాను. మధ్యలో గుమ్మానికి తలుపులు లేవుగాని ఆ షాపు రెండు గదులుగా వుంది. షాపతను కాబోలు లోపలి గదిలో గుమ్మానికి ఎదురుగా స్టూలు మీద కూర్చుని ఎవరితోనో మాట్లాడుతున్నాడు. అతను మాట్లాడుతున్న ఆ రెండవ మనిషి బయటకు కన్పించడం లేదు. నన్ను చూసి అతను లేవబోతూ ఏమి కావాలని అడుగక ముందే అతన్ని చేత్తో వారిస్తూ నా చూపును 'మైదానం' ర్యాక్ వైపు తిప్పాను. 'మైదానం' పక్కన 'దైవమిచ్చిన భార్య' చేతిలోకి తీసుకున్నాను. అట్ట కొత్తగానే ఉంది. లోపలి పేజీలు మాత్రం నీర్కావి రంగులో ఉన్నాయి. అంటే ఎవరో చదివేసిన పుస్తకం కాదు గాని పాత స్టాక్ అన్పించింది. ప్రింటులో వెల ముప్పయి అయిదు రూపాయలుంది. దాని పక్కన, పెన్సిల్‌తో ఐదు అని వేసి ఉంది. బేరం చేయకుండానే ఐదుకు ఇచ్చేస్తారన్న మాట. ఆ ర్యాక్‌లో ఇంచుమించు అన్నీ అటువంటి పుస్తకాలే వున్నాయి. అక్కడే ఓ అరగంట గడిపాను. ఒకటి రెండు పుస్తకాలు తీసుకున్నాను.

ఇంతలో వైన్‌షాపు దగ్గర అంతకు ముందు చూసిన 'పంపు క్రింద తడిసిన పిచ్చుక' – 'సముద్రాలుగారూ', 'సముద్రాలుగారూ', అంటూ వేగంగా షాపులోకి వచ్చాడు అప్పుడు అతన్ని నేను దగ్గరగా చూసాను.

'హరినారాయణగారు మా బోస్‌గారికి ఫోన్ చేసారండి. మిమ్మల్ని ఎనిమిది గంటలకి బృందావన్ సెంటర్లో ఉండమన్నారంటండి. ఆయ్ నేను ఎల్తన్నానండి' అంటూ లోపలి గదిలో ఉన్న నాకు కనిపించని ఆ రెండవ మనిషికి కబురు చెప్పి బయటకు నడుస్తున్నాడు. అతన్ని చూస్తే నాకెందుకో అప్రయత్నంగా నవ్వు వచ్చింది. చిన్నగా నవ్వాను. తనూ నవ్వుకొంటూ వెళ్ళి పోయాడు. ఎందుకు నవ్వావని అతడు నన్ను అడుగలేదు. నేను ఎందుకు నవ్వానో నిజానికి నాకూ తెలీదు.

ఆ షాపులో గైడ్లు, టెక్స్ట్ పుస్తకాల ర్యాకుల మధ్య సాహిత్య సంబంధమైన పుస్తకాలు ఉన్న ర్యాక్ అదొక్కటే. అందులోనే ఒక అరలో ఒక మూల నాటకాల పుస్తకాలు ఓ డజను దాకా ఉన్నాయి. 'పోయిట్రీ... సముద్రాలు... పుస్తకాలు... సముద్రాలు... ఎక్కడున్నా సముద్రాలు... ఉన్నాయా? సముద్రాలు'. అవును ఇది నాకు బాగా పరిచయం ఉన్న పేరు కాదూ? అవును ఇది బెజవాడ కదా? నేనున్నది పాత పుస్తకాల షాపు. నాకు బాగా పరిచయం ఉన్న పేరు. ఎవరీ లోపలి గదిలో ఉన్న సముద్రాలు?

గుమ్మం వద్ద నిలబడి లోపలికి వంగి చూస్తూ, 'మీరేనా సముద్రాలు?' అడిగాను.

స్టూలు మీద కూర్చున్న అతను ముందు గదిలోకి వచ్చాడు.

'ఎవరండీ?' తనే అడిగాడు.

ఈ సముద్రాలు ఎక్కడో అమృతం తాగినట్టున్నాడు. ఏ మార్పూ లేదు. మనిషి కొంచెం గుండ్రమై నునుపు తేలడం తప్ప. నేనైతే అతన్ని పోల్చాను.

–2–

పందొమ్మిది వందల డెబ్బయి ఒకటి నాటి రోజులవి. నేను బెజవాడ ఆంధ్రా లయోలా కాలేజీలో ఇంటర్మీడియట్‌లో చేరాను. స్వంత ఊరు ఆదోని అయినా నేను అక్కడ ఉండడం నాకు తెలీదు. నాన్న ఆ యేడాది నిర్మల్ నుండి రాజాంకు ట్రాన్స్‌ఫర్ అయ్యారు. బి.డి.ఓ. ఆఫీసులో సీనియర్ క్లర్కుగా చేసేవారు నాన్న. అప్పట్లో చిన్న ఉద్యోగాలకు కూడా రాష్ట్ర స్థాయి ట్రాన్స్‌ఫర్లు ఉండేవి. ఈ కాలేజీలోనే నేను చదవాలని రాజాం నుండి నన్ను బెజవాడ పంపారు. మొదటి ఏడాది సగం గడిచేసరికి కొందరు సీనియర్లు పరిచయం అయ్యారు. వాళ్ళతో కలిసి ఆదివారాలు బయటకు వెళ్లేవాణ్ణి. అలా వెళ్తూ వెళ్తూ క్రమంగా నా వెతుకులాట ఒక చోట ఆగిపోయింది. ఇక అంతే! బి.ఎ. ఫైనలియర్ అయ్యేంతవరకు ఆ ఐదేళ్ళు బెజవాడలో ఉంటే మాత్రం ఆదివారం ఒక గంట అయినా అక్కడ గడపాల్సిందే. అదే సముద్రాలు పాత పుస్తకాల షాపు.

షాపంటే అదేం పెద్ద షాపేం కాదు. అలంకార్ సినిమా హాలు ఎదురుగా ఉన్న షాపుల మలుపు ముందు ఫుట్‌పాత్ మీద ప్రతి ఆదివారం ఉదయం తొమ్మిది కల్లా రంచనుగా చుట్టూ పుస్తకాలు సర్దుకుని వాటి మధ్యలో కూర్చుని ఉండేవాడు సముద్రాలు. తన షాపు వద్దకు వచ్చే మా కాలేజి వాళ్ళంతా తనకు తెలుసు. వాళ్ళను పేర్లు

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

**జాన్‌సన్ చోరగుడి**

100 RACHANA ENTINTI PATRIKA (MONTHLY) : OCTOBER, 2007. RNI NO. APTEL/2001/4453 : Postal Regn. No. H/SE-745/2006-2008

# టీమిండియాకు శుభాభినందనలు!




రెండు పుష్కరాల తర్వాత మరో విజయహేల!

టీమిండియాలోని ఒక సభ్యుని ఇంట్లో 'రచన' నెలనెలా చదవబడడం యాదృచ్ఛికం!